
# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 17 ఏప్రిల్ 2024 పేజీలు 8


## పెద్దమ్మ తల్లికి బోనాలు

పూజలో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ కూతురు, అల్లుడు త్రిష, మణికంఠ



అల్లాదుర్గం, మేజర్‌న్యూస్: అల్లాదుర్గం మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో పున:నిర్మితమైన శ్రీపెద్దమ్మతల్లి బోనాలు ఘనంగా జరిగాయి. గ్రామస్తులు ఉదయం నుంచి ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి బోనాలను సమర్పించారు. బోనాల్లో పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అకట్టుకున్నాయి. గ్రామస్తులు ఆడబిడ్డలకు కొత్త దుస్తులు పెట్టి ఒడి బియ్యం పోశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బలరాం, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అభిలాష్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, బాలకృష్ణ, సదానందం, అంజన్న, శ్రీనివాస్ రెడ్డి, శేఖర్ పటేల్, విట్టల్ రెడ్డి, సురేష్ సెట్, బేతాయ్య, శ్రీశైలం, మధు, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్‌తో అధిక దిగుబడి

ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపాలి
-జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి జి.సువర్ణ



వివరాలు 5లో



## శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

వివరాలు 4లో

# ఎన్నికల సజావుగా నిర్వహణకు... రాజకీయ పార్టీలు సహకరించాలి

## : కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మెజార్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లతో తో కలిసి కలెక్టరేట్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నామినేషన్ల ప్రక్రియ, ఎన్నికల నిర్వహణ, ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు, ఖర్చుల రిజిస్టర్ ల నిర్వహణ, తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... 18 వ తేదిన నోటిఫికేషన్ ప్రకటించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని,25 వ తేదీన నామినేషన్ల స్వీకరణ ముగుస్తుందని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను ఏప్రిల్ -25 తేదీ సాయంత్రం 3:00 గంటల లోగా వేయాలన్నారు.కార్యాలయ పని దినాల్లో ఏప్రిల్ -18 వ తేదీ నుంచి 25 వ తేదీ వరకూ ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 03.00 గంటల వరకూ నామినేషన్ లు స్వీకరిస్తానని చెప్పారు. 26 వ తేదీన నామినేషన్ ల స్క్రూటినీ ఉంటుందన్నారు. 29 వ తేదీన నామినేషన్ ల ఉపసంహరణ కు తుది గడువు అని చెప్పారు.మెదక్ పార్లమెంట్ సంబంధించి అన్ని కలిపి మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థుల సౌకర్యార్థం నామినేషన్ కేంద్రాలలో హెల్ప్ డెస్క్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు అభ్యర్థులు తమ నామినేషన్లను హెల్ప్ డెస్క్ లో చెక్ చేయించుకోవాలన్నారు. ఒక అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్ సెట్లను దాఖలు చూసేందుకు అవకాశం ఉందన్నారు.నామినేషన్ ల దాఖలుకు అభ్యర్థితో పాటు 5 గురికి ( 1'4) కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు .ఫారం -6 ద్వారా సమర్పించే అఫిడవిట్ లో అన్ని ఖాళీలు పూరించాలని చెప్పారు .





నామినేషన్ సమయంలో క్రిమినల్ కేసులు, కన్విక్షన్ కేసుల వివరాలు ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా లో 3 సార్లు పబ్లిష్ చేయాలన్నారు.అభ్యర్థులు కొత్త ఖాతా తెరిచి దాని నుంచే చెల్లింపులు జరపాలన్నారు. నామినేషన్ కేంద్రం నుంచి 100 మీటర్ల దూరం వరకు బారికేడ్లు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల దూరం నుండి కేవలం 3 వాహనాలనే అనుమతిస్తామని చెప్పారు. ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు సహకారం అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ పార్టీలకు ఎల్బీనగర్‌లో చోటు లేదు

● మల్కాజ్‌గిరి గెలుపే కాంగ్రెస్ పార్టీ సైన్యం లక్ష్యం ● శాసనసభ ఎన్నికల్లో భౌతికంగా గెలువు మాదే ● కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్లో మతతత్వ పార్టీలకు స్థానం లేదని గడచిన ఎన్నికల్లో ప్రజలు నిరూపించారని లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడుతూ ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఓడిన గెలిచినట్లేనని ఆయన అభిప్రాయపడ్డారు. రెండు లక్షల 85 ఓట్లలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గెలుచుకున్న ఓట్లు 1లక్షా 10 పదివేలు మాత్రమే, మిగిలిన 1లక్ష్యా 85 వేల ఓటర్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని విస్మరించారని ఆరోపించారు. జరగబోతున్న మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరవున పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డి ని గెలిపించల్సిన అవశ్యకత ప్రతి కాంగ్రెస్ పార్టీ సైన్యంపై ఉందన్నారు. మొన్నటి ఎన్నికల వరకు బీజేపీ, బీ ఆర్ ఎస్ లు ఏవిధంగా కుమ్మక్కై అడుగడుగునా కాంగ్రెస్ ను భూస్థాపితం చేయాలని ప్రయత్నించి విఫలం చెందారో అందరికీ తెలిసిన విషయమే . ఇప్పుడు మరొక్కసారి రెండు పార్టీ లు లోపాయికారీ ఒప్పందాలతో కుమ్మక్కై కాంగ్రెస్ ను దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు..బీ ఆర్ ఎస్ కు చెందిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బీజేపీ కి ఓట్ వేయాలని బహిరంగంగా చెబుతున్నారనీ ఆయన ఆరోపించారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలకు భయపడి బీజేపీ ముందు సాగిల పడి మొక్కుతున్నరనీ ఎద్దేవ చేశారు. ఈ కుట్రలను భగ్నం చేయాలి మల్కాజిగిరి గడ్డ మీద కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా మా వంతు సహాయకరాలు పార్టీకి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఇది ప్రజాస్వామ్యనికి రాజ్యాంగాన్ని విధ్వంసం చేసి నియంతృాఎత్వం తెద్దమనుకుంటున్న బీజేపీ కి మధ్య జరుగు తున్న ఎన్నికలన్నారు. ప్రజలు చైతన్యం చూయించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎంపీ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, శ్రీనాథ్ ,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్లను క్రమబద్ధీకరించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ డిమాండ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నేషనల్ హెల్త్ మిషన్ ఎన్.హెచ్.ఎం స్కీములో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిన పనిచేయుచున్న నర్సింగ్ ఆఫీసర్ (స్టాఫ్ నర్స్) లను రాష్ట్ర ప్రభుత్వం పర్మనెంట్ చేయాలని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి, ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం నరసింహ డిమాండ్ చేశారు. మంగళవారం హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ జనరల్ బాడీ సమావేశం యూనియన్ అధ్యక్షురాలు కే నిశాంతిని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎం నరసింహ మాట్లాడుతూ.. ఎన్ హెచ్ ఎం స్కీములో కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుకునే సందర్భంలోనే వీరికి రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ఆధారితంగా సెలక్షన్ చేయటం జరిగిందని, కరోనా లాంటి పరిస్థితుల్లో సైతం పేద ప్రజలకు అండదండగా ఉండి వారి సేవలను అందించి వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టినటువంటి నర్సింగ్ ఆఫీసర్లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంట్రాక్టు చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ వేతనం కాంట్రాక్టు ఉద్యోగులకు ఇవ్వాలి అని ఉన్నప్పటికీ వీరికి అతి తక్కువ జీతాలు చెల్లిస్తున్నారని చట్ట ప్రకారం వీరి జీవితం 36వేల 750 ఇవ్వాల్సి ఉండగా కేవలం రూపాయలు 29,900/- మాత్రమే చెల్లిస్తూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురి చేస్తున్నదని వారు విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైన వీరికి న్యాయం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ... రాబోయే రికట్మెంట్లో కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్లకు 30 మార్కులు వెయిటేజీ ఇచ్చి వీరు అందరినీ పర్మనెంట్ అయ్యేందుకు కృాఎషి చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామస్థాయిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నటువంటి నర్సింగ్ ఆఫీసర్లను విస్మరించడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని వారు తెలియజేశారు. నర్సింగ్ ఆఫీసర్లు అధిక పని భారంతో సతమతమవుతున్నారని అన్ని స్థాయిల్లో సరిపడా సిబ్బందిని నియమించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట నూతన కమిటీ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షురాలుగా కే నిశాంతిని, ప్రధాన కార్యదర్శిగా మరియా, ఉపాధ్యక్షులుగా కె. చంద్రకాంత్, బి రత్నకుమారి, సహాయ కార్యదర్శిగా బి వనిత ఎస్.కె హిమామ్బి, కోశాధికారిగా ఎస్ సరితలను ప్రకటించారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని దేశంలోనే నెంబర్1 చేస్తా-దానం నాగేందర్



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః పార్లమెంట్ ఎన్నికల వేళ ఈ 24రోజులు కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం కష్టపడితే తాను సంవత్సరంలో 365రోజులు సికింద్రాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటానని కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ పేర్కొన్నారు. ముషీరాబాద్‌లో ముషీరాబాద్ నియోజకవర్గపరిధిలోని బూతుస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు అన్ని డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులు, సీనియర్‌నేతలు, యూత్ కాంగ్రెస్‌నేతలు, ఎన్‌ఎస్‌యూనేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడు కార్యక్రమాన్ని సమన్వయం చేయగా అరవింద్ సభకు అధ్యక్షత వహించారు. తమ ప్రత్యర్థిబీజేపీ అని అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో తాను నగరంలో చేసిన కృషిని వివరించారు. కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గాన్ని దేశంలోనే నెంబర్1 చేస్తా- అన్నారు దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎన్నో నామినేటెడ్ పదవులు ఎదురుచూస్తున్నాయని ,కష్టపడ్డవారికి పదవులు వస్తాయన్నారు. రానున్న జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ ఎన్నికల్లో పార్టీకి అంకితభావంతో పనిచేసేవారికి అవకాశాలు వస్తాయని అన్నారు. ఇందిరమ్మ కమిటీలు కీలకం కానున్నాయని ఆరు గ్యారెంటీల అమలుకు ఈ కమిటీలు దోహదపడ్తాయన్నారు. బాధ్యతలు ఉంటాయన్నారు. రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను రాజ్యసభలో ఉంటే పార్లమెంట్‌లో దానంను గెలిపించాలని కోరారు. బీజేపీ ఎంపీగా, మంత్రిగా కిషన్‌రెడ్డి గెలిచి నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. గత పదేళ్ళుగా తాను ప్రజలకోసం. పార్టీ జెండా కోసం పడిన కష్టాన్ని ఆయన వివరించారు. అరవింద్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేసారుఉ. రఘు, హకీం, వాజిద్ హుస్సేన్, రమేశ్, గౌరీశంకర్, వీడీకృష్ణ, కల్పనాయాదవ్,జీ.నాగభూషణం తదితరులు ఈ బూత్‌స్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

# నారాయణగూడలో కుంగిన రోడ్డుకు మరమ్మతులు.



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నారాయణగూడ ఫ్లైఓవర్ పక్కన ,మే ఫీల్ రెస్టారెంట్ సమీపంలో కుంగిన రోడ్డు ను కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి సూచన మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ మంగళవారం మరమ్మతులు చేయించారు. జలమండలి, జిహెచ్ఎంసి సిబ్బందితో మండుటెండలో నిలబడి ప్రజల సౌకర్యార్థం పనిచేయించారు. డివిజన్లో కొన్ని ప్రాంతాల్లో రోడ్లు కుంగినట్లు బస్తీల ప్రజలు తనకు తెలిపారని మేనేజర్ మహేందర్ రెడ్డి కి చెప్పారు. సిబ్బందితో ఆ ప్రాంతాల్లో కూడా తక్షణమే మరమ్మత్తులు చేయించాలని ఆదేశించారు. రోడ్లు డివిజన్ కు జీవనాడులని, కుంగిన ప్రతిచోట తక్షణమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. బస్తీలలో మంచినీరు ఇబ్బందులేకుండా వేసవి తాపం నుంచి వారిని కాపాడాలని మరో మారు మేనేజర్ కు ఈ సందర్భంగా రామన్ గౌడ్ స్పష్టం చేశారు.

# ఉగాది పురస్కారాలు




ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో 11వ వార్షికోత్సవం వ్యవస్థాపకులు లలితా రావు రవీందభ్రారతి లో జరిగింది. ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. భరణి శంకర్ జ్యోతి రెడ్డి వల్లూరి విజయ కుమార్ పి.పద్మావతి అతిధులుగా హాజరయారు. **ముషీరాబాద్ /రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# ఆకాష్‌పురిలో శ్రీరామ శోభయాత్రకు శ్రీరాముడి విగ్రహాన్ని సిద్ధం చేసిన ఎమ్మెల్యే టి. రాజాసింగ్



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః ప్రతి ఏటా శ్రీరామ నవమి పండుగ సందర్భంగా దూల్‌పేట్‌లోని ఆకాశ్‌పురినుంచి భారీ ఏత్తున నిర్వహించే శ్రీరామ శోభ యాత్రను, ఈసారికూడ గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్ పెద్ద ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆయన తెలిపారు. ఈ శోభయాత్ర ధూల్‌పేట్‌నుంచి బయలుదేరి, మంగళ్‌హాట్, పురానాపూల్, జుమ్మెరాత్‌బజార్, చుడిబజార్, బేగంబజార్ ఛత్రీ, సిద్దిఅంబర్‌బజార్, కోఠి, సుల్తాన్‌బజార్‌గుండా హనుమాన్ టెక్డీలోని హనుమాన్ వ్యాయామశాలవరకు చేరుకుటుందని ఆయన చెప్పారు. శ్రీరామ శోభయాత్రలో ఇటీవల అయోధ్యలోని శ్రీరామ మందిరంలో ఏవిధంగా అయితే శ్రీరాముడిని బాల రాముడి రూపంలో విగ్రహాన్ని ప్రతిష్టించినట్లే, ఈసారికూడ మహా శోభయాత్రలో అదే రూపంలో బాల రాముడి విగ్రహాన్ని ఊరేగిస్తున్నట్లు ఏమ్మెల్యే రాజాసింగ్ తెలిపారు. శ్రీరామ మహా శోభయాత్రకు వివిధ ప్రాంతాలనుంచి భారీగా తరలివచ్చి, శోభయాత్రను దిగ్విజయం చేయాలని ఆయన కోరారు.

# మాస్టర్ ట్రేనర్స్ నీ ఎన్నికల విధుల నుండి తొలగించాలి

.డి సి సి ప్రధాన కార్యదర్శి .మీసం నాగరాజు యాదవ్.....



సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : సిద్దిపేట నియోజకవర్గ ఎన్నికల విధులలో గత 2014 లో నియమించినప్పటినుండి నేటి వరకు ఎన్నికల మాస్టర్ ట్రేనర్స్ గా విధులు నిర్వర్తించిన అధికారులను వెంటనే మార్చాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ,సిద్దిపేట ఎన్నికల రిటర్నింగ్ అధికారికి మంగళ వారం రోజున ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో, సిద్దిపేట కలెక్టర్ గా వెంకట్రామిరెడ్డి విధులు నిర్వర్తిస్తున్న సమయంలో హరీష్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఉండే, పార్టీకి అనుబంధంగా పనిచేసే కొంతమంది ఉద్యోగులను ఎన్నికల మాస్టర్ ట్రేనర్స్ గా నియమించారన్నారు .అప్పటినుండి నేటి వరకు ప్రతి ఎలక్షన్ లో వీరే ఎన్నికల విధులు నిర్వర్తించారన్నారనీ అన్నారు .ప్రతి ఎన్నికల్లో వీరు బిఆర్ఎస్ పార్టీకి, మాజీ మంత్రి హరీష్ రావుకు అనుకూలంగా పనిచేశారని మండిపడ్డారు .గడిచిన గత రెండు ఎన్నికల్లో సిద్దిపేటలో హరీష్ రావుకు అనుకూలంగా మెజార్టీ ఓట్ల కోసం రిగ్గింగ్ కు బి ఆర్ ఎస్ నాయకులకు సపోర్ట్ చేశారన్నారు.గతంలో హరీష్ రావు కు వచ్చిన లక్ష ఓట్ల మెజారిటీ వీరి ద్వారా ,వీరి సహాయంతో రిగ్గింగు చేసినవే అన్నారు .అంతేకాకుండా నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ లో కూడా అవకతవకలకు,దొంగ ఓట్లకు సహకరించినట్లు తెలిసిందన్నారు .ప్రస్తుతం బిఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థిగా మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డి పోటీ చేస్తున్నదున్న ,ఈ మాస్టర్ ట్రేనా ర్స్ బిఆర్ ఎస్ కు ,వెంకట్ రాంరెడ్డి కి అనుకూలంగా పనిచేసే అవకాశం ఉందన్నారు .అంతే కాకుండా గోప్యంగా ఉంచాల్సిన ఎన్నికల అధికారుల వివరాలు ఎప్పటికప్పుడు హరీష్ రావుకు ,బిఆర్ ఎస్ నాయకులకు తెలియజేసినట్లు ఆరోపించారు. ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా రిగ్గింగ్ కు పాల్పడకుండా ఉండాలంటే గతంలో నుండి ఎన్నికల్లో మాస్టర్ పనిచేసిన అధికారులను వెంటనే తొలగించి ఎన్నికలు సజావుగా తాగే విధంగా చూడాలన్నారు .ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి,మంత్రుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమం లో మండల మీసం మహేందర్ యాదవ్, ఉపాధ్యక్షులు సందబోయిన పరశురాం, సెక్రటరీ కొరిమి రాజు, యూత్ కాంగ్రెస్చిన్నకోడూరు మండల ప్రెసిడెంట్ ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు ఉడుత ప్రశాంత్ నాయకులు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన విద్యార్థులు




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల సిద్దిపేట ఎన్ఎస్ఎస్ మరియు ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళ వారం రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వాతి, సూపర్వైజర్ కనక చంద్రం మరియు సిబ్బంది పాల్గొని కళాశాల సిబ్బంది మరియు విద్యార్థినిల నుండి రక్తాన్ని సేకరించారు. కళాశాలలో ఈ ప్రోగ్రాం ఏర్పాటుకు కృషి చేసిన ఎన్ ఏస్ ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్ డాక్టర్ సామ సువర్ణాదేవి, సిబ్బంది మరియు విద్యార్థినిలు రక్తదానం చేయడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి జీవన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి సీతారాములు, డాక్టర్ స్రవంతి హర్షం వ్యక్తం చేస్తూ రక్త దాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోకూడదు

## : వ్యవసాయ అధికారి రాకేష్



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని గ్రామాల రైతులు దళాలను ఆశ్రయించి వరి ధాన్యాన్ని విక్రయించి రైతులు ఎవరు మోసపోకూడదని వ్యవసాయ శాఖ అధికారి ఏఈఓ రాకేష్ అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని నర్సాయపల్లి, గాగిలాపూర్, గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల రైతులు తాము పండించిన వరి ధాన్యం పంట పొలాల వద్ద 17% తేమ మించకుండా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధరకు రైతులు నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని తీసుకువచ్చి విక్రయించుకోవాలని సూచించారు. దళారులను ఆశ్రయించి తక్కువ ధరకు అమ్ముకొని రైతులెవరు నష్టపోకూడదని సూచించారు. కొనుగోలు కేంద్రంలో విక్రయించే రైతులు ఆధార్ కార్డు పట్టాదార్ పాస్ బుక్ బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లను సెంటర్ నిర్వాహకులకు అందించాలని కోరారు.

# పల్లె దావకాన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ సుధీర్ రాజ్



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని రేబర్తి గ్రామంలో గల పల్లె దావకాన వైద్య సేవలను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధీర్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున డి హైడ్రేషన్ అయినప్పుడల్లా మనిషి నీరసంగా ఉన్నప్పుడు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ ఒక లీటర్ నీటిలో కలిపి త్రాగాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి నాలుగు గంటల మధ్య వెలువడే సూర్య రష్మీ కిరణాలు అతి ప్రమాదమని అత్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని ప్రజలకు సూచించారు. ఎండ తీవ్రతల వల్ల ఎవరైనా అస్వస్థతకు గురైతే గ్రామంలోని పల్లె దావకాన వైద్యాధికారిని సంప్రదించాలని పల్లె దావకాన లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని దావకాన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పల్లె దావకాన వైద్యాధికారిని డాక్టర్ ప్రతిభ, ఏఎన్ఎం మల్లేశ్వరి, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఆశా కార్యకర్తలు యశోద, కవిత, కనక లక్ష్మి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రసాయన వ్యర్థ జలాల విడుదలతో ఉక్కిరిబిక్కిరి

ఫిర్యాదు చేసిన పట్టించుకోని పిసిబి యంత్రాంగం
అసానికుంట, ప్రధాన మురుగు కాల్వల్లోకి చేరుతున్న రసాయన వ్యర్థ జలాలు



జిన్నారం మేజర్ న్యూస్:పారిశ్రామిక వాడలో మిట్ట మధ్యాహ్నం ఘటన వాసనలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.బొల్లారం పారిశ్రామికవాడలోని ఓ రసాయన పరిశ్రమ యదేచ్ఛగా రసాయన వ్యర్థ జలాలను పట్టపగలే దర్జాగా ఆసాని కుంట ప్రధాన కాలువలోకి విడుదల చేయడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాత్రి వేళల్లో రసాయన వ్యర్థ జలాలు మురుగు కాలువల్లోకి విడుదల చేయడంతో ఘాటైన వాసనలు వాతావరణం లోకి చేరి స్థానికులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి అంటూ వాపోతున్నారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై పిసిబి అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెలువడుతున్న వాసనలతో అనారోగ్యానికి గురై స్థానికుల అవస్థలు గమనించి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పారిశ్రామిక వాడ ప్రజలు విజ్ఞప్తి చేశారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు తరలిన బిఆర్ఎస్ నాయకులు



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : సంగారెడ్డి జిల్లా సుల్తాన్ పూర్ లో నిర్వహిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు పెద్ద శంకరంపేట నుండి నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అధిక సంఖ్యలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు.. పెద్ద శంకరంపేట తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నుండి ప్రత్యేక వాహనాలలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సభకు తరలి వెళ్లారు.. పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్.. పేట జడ్పిటిసి విజయరామరాజు... ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు...

# పెద్ద శంకరంపేటలో సిఐఎస్ఎఫ్ పోలీసులతో కవాతు

పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ :. పార్లమెంట్ ఎన్నికల కోడ్ లో భాగంగా మెదక్ జిల్లా ఎస్పీ బాలస్వామి ఆదేశానుసారం మంగళవారం మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో.. బూరుగుపల్లి గ్రామంలో అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి.. పెద్ద శంకరంపేట ఎస్సై శంకర్ ఆధ్వర్యంలో సిఐఎస్ఎఫ్ పోలీసులతో కలిసి కవాతు నిర్వహించారు.. ఎన్నికల సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడానికి ఆయా గ్రామాలలో పోలీస్ కవాతులను నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో పెద్ద శంకరంపేట పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# వాటర్ ట్యాంకర్లను అడ్డుకున్న కౌన్సిలర్లు

## ప్రైవేట్ వ్యక్తులు నీటి సరఫరా చేయడంపై నిలదీత అధికారులు చర్యలు తీసుకోవాలంటూ కౌన్సిలర్ల డిమాండ్





జిన్నారం మేజర్ న్యూస్:నీటి సరఫరా చేసే ట్యాంకర్ల పై ప్రజలు గుర్తించే విధంగా మున్సిపాలిటీ ఉచిత నీటి సరఫరా పేరు ఏర్పాటు చేయాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్లు చంద్రయ్య, గోపాలమ్మలు అధికారులను కోరారు. మంగళవారం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో నీటి ఎద్దడి సమస్యను తీర్చేందుకు ఏర్పాటుచేసిన రెండు వాటర్ ట్యాంకర్లపై బొల్లారం మున్సిపాలిటీ పేరు లేకపోవడంతో ట్యాంకర్ల ను కౌన్సిలర్లు అడ్డుకొని నిలదీశారు. ప్రైవేట్ వ్యక్తులు నీటి సరఫరా చేస్తుండడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ నుంచి వచ్చే ట్యాంకర్లపై పేరుతో పాటు ఉచిత నీటి సరఫరా అని ఉంటేనే ప్రజలు గుర్తిస్తారని లేనియెడల ప్రైవేటు వ్యక్తులు నీటిని అమ్ముకోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికలవేళ రాజకీయాలు చేయొద్దంటూ కౌన్సిలర్లు హెచ్చరించారు. ఈ వ్యవహారంపై మున్సిపల్ కమిషనర్, అధికారులు తక్షణమే స్పందించి తగు విధంగా చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు.

# ఇంటింటికి బిజెపి నాయకుల ప్రచారం



పెద్ద శంకరంపేట్... మేజర్ న్యూస్ :జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్‌ను గెలిపించాలని కోరుతూ మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట లో మంగళవారం మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వివరిస్తున్నారు.. మూడోసారి కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి కార్యకర్తలు నాయకులు ఇంటింటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను వివరించడం జరుగుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్.. మంగలి కృష్ణ ఎర్ర శ్రీహరి.. గుడాల కృష్ణ అనిల్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# సువర్ణ ప్రాసన ఔషధం కాదు ఇదీ ఒక సంస్కారం




సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : ప్రతి నెల పుష్యమి నక్షత్రం రోజున సువర్ణ ప్రాసన స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ సిద్దిపేట అధ్వర్యంలో అందజేయబడుతుందని ప్రధానాచార్యులు మోత్కు నరేష్ కుమార్ అన్నారు . ఈ సువర్ణప్రాసన అనేది ఒక ఔషధం కాదు ఇది ఒక సంస్కారం అని అన్నారు .ఔషధం కేవలం శరీరానికి మాత్రమే పనిచేస్తుంది కానీ సంస్కారం మనసుకు కూడా పనిచేస్తుందని తెలిపారు.పిల్లలకు మనం ఇవ్వాల్సినటువంటి సంస్కారాలు అన్నింటిలో ఇది అత్యంత ముఖ్యమైనటువంటి సంస్కారమని చెప్పారు. ఈ సువర్ణ ప్రాస నా సంస్కారాన్ని యజ్ఞం చేసి యజ్ఞం అనంతరం సువర్ణ ప్రాసన సంస్కారాన్ని ఇవ్వాలని విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ న్యూఢిల్లీ వారు సూచించిన పద్ధతిలో మంగళ వారం రోజున స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ యందు సువర్ణప్రాసన సంస్కారాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సువర్ణ ప్రాసన వలన బుద్ధిమాంద్యం తగ్గడమే కాకుండా జ్ఞాపక శక్తి పెరుగుతుందని ,నరాల వ్యవస్థ బలపడుతుందని,శరీరం దృఢతరమవుతుందని ,చదువుకునే పిల్లలకి ఏకాగ్రత పెరుగుతుందని ,కలర్ కాంప్లెక్స్ వృద్ధి తో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సువర్ణ ప్రాస నా ప్రముఖ గంధసిరి కృష్ణమూర్తి గ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ది వైకుంఠం, కొమరవెల్లి శేఖరం, అలయన్స్ క్లబ్ సభ్యులు, ఆచార్యులు, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : స్టేషన్ ఫైర్ అధికారి శ్రీశైలం

పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : వేసవికాలంలో అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్ద శంకరంపేట స్టేషన్ ఫైర్ అధికారి శ్రీశైలం అన్నారు.. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం పెద్ద శంకరంపేట లోని ప్రియాంక కాలనీలో ప్రజలకు అగ్ని ప్రమాదాలకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బంది అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా వారు ఫైర్ సేఫ్టీ పోస్టర్ ను విడుదల చేశారు.. ఎక్కడైనా అగ్ని ప్రమాదం సంభవిస్తే వెంటనే పెద్ద శంకరంపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించాలన్నారు.. ఈ కార్యక్రమంలో అగ్రిమాపక శాఖ సిబ్బంది రాజా వెంకటరెడ్డి రమేష్ .. రాజశేఖర్.. సాయి కిరణ్.. గోపాల్ .. రాజేందర్ ఇబ్రహీం .. తదితరులు పాల్గొన్నారు...



# శ్రీ రామనవమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు మంగళ వారం రోజున ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీరామ నవమి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు... హక్కుల కంటే బాధ్యత గొప్పదన్నది రామతత్వం! కష్టంలో కలిసి నడవాలన్నది సీతాతత్వం.. శ్రీరాముడు కష్టాల్లో మనో నిబ్బరం కోల్పోకుండా ముందుకు సాగి విజయం సాధించారు అని.. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు నడవాలన్నారు.. మానవ అవతారమూర్తులైన సీతారాములు ధర్మసంస్థాపనకు నిలువుటద్దంగా నిలిచారని స్పష్టం చేశారు. శ్రీరాముని అనుగ్రహముతో అన్నిరంగాల్లో పురోభివృద్ధిని సాదించాలని... ఈ యేడు వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందం తో పాడి పంటలతో వర్ధిల్లాలని భగవంతున్నీ ప్రార్థిస్తున్నానని అన్నారు.. శ్రీ సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవాన్ని వేడుకగా జరుపుకోవాలని.. ప్రజలందరు ఆనందోత్సాహాల మధ్య సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు..



# జహీరాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

## యువజన కాంగ్రెస్ నాయకులు స్వామి శరన్ గౌడ్




నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే జహీరాబాద్ మాజీ ఎంపీ పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు ప్రస్తుతం జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేస్తున్న సురేష్ కుమార్ షెట్కర్ కు నా రా య ణ ఖే డ్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు ప్రతి ఒక్క కార్యకర్త ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల.సంజీవరెడ్డి నాయకత్వంలో పార్టీలకు అతీతంగా ఓటు వేసి సురేష్ షెట్కర్ ను భారీ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని బాచేపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ స్వామి శరన్ గౌడ్ విజ్ఞప్తి చేశారు

# ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతినిత్యం వ్యాయామంతో పాటు క్రీడలు ఆడాలి

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి పి.శ్రీకాంత్

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో మంగళవారం యూత్ పిల్లలు విద్యతోపాటు శారికంగా ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతినిత్యం వ్యాయామంతో పాటు క్రీడలు ఆడాలనే ఉద్దేశంతో యువతకు తన వంతుగా వాలీ బాల్ కిట్లును అందజేసిన యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ ఈ కార్యక్రమంలో శివకుమార్ అశోక్ దత్తు బాలు బాచేపల్లి వాలీబాల్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# జమాతే ఇస్లామి హిందూ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : జమాతే ఇస్లామి హిందూ సదాశిపేట వారి ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు అశ్వక్ హుస్సేన్ అధ్యక్షతన స్థానిక ఎస్ఏ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం నాడు సాయంత్రం ఈద్ మిా లాబ్ కార్యక్రమ వేడుకల సభ అబ్దుల్ రషీద్ ఖురాన్ పారాయణంతో సభ ప్రారంభించడం జరిగింది. ఖురాన్ తెలుగు అనువాదం జహీరుద్దీన్ పట్టణం చేయగా తొలి పలుకు జిల్లా అధ్యక్షులు జమాతే ఇస్లామీ ఇందు సంగారెడ్డి సాహెద్ మహినుద్దీన్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగు వక్త అమీనుద్దీన్ ప్రసంగిస్తూ రంజాన్ నెల ప్రాముఖ్యతను రోజు ఉపవాస దీక్షలను గురించి ప్రసంగిస్తూ ప్రపంచంలోనే ప్రతి ముస్లిం ఎక్కడ ఉన్న రంజాన్ మాసంలో కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసం ఉండి రాత్రి సమయంలో మసీదులలో తరలి వెళ్లి నమాజ్ చేస్తూ ఖురాన్ పారాయణం చేస్తారు. లైలా తుకాదు రాత్రి జాగరణ చేస్తూ అల్లాహులను గ్రహం కోసం మేలుకొంటారు ప్రతి ముస్లిం ఈ నెలలో ఎక్కువగా దానధర్మాలు చేస్తారు. తాము సంపాదించుకున్న దాచుకున్న సొమ్ములో నుండి రెండున్నర శాతం డబ్బులు బీదవారికి వితంతువులకు అనాథలకు చెల్లించి దయాగుణాన్ని అల్లా ప్రసన్నతను కొని ఆడుతారు ఇదిగా వెళ్లి ఈదు నమాజ్ చేసి ప్రతి ఒక్కరికి ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతూ ఒకరికి ఒకరు ఆ లింగనం చేసుకొని పండుగ జరుపుకుంటారు అని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఖలీద్ ముబాసిక్ జాఫర్ మాట్లాడుతూ హిందూ ముస్లిం ఐక్యతను తెలపడానికి ఇట్టి ఈద్ మిా లాబ్ కార్యక్రమాలు జమాలి ఇస్లామీ హిందూ యావత్ దేశమంతటా నిర్వహిస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రజలలో ఒక మంచి సందేశం చెందుతుందని తెలిపారు ఒకరి పండుగలలో ఇంకొకరు పాలు పంచుకోవడం ద్వారా సోదరీ భావం ప్రేమ ఆప్యాయత ఒకరిపై ఒకరు నమ్మకం సానుభూతి కలిగి ఈర్ష అసూయ అహంకారం ఉద్వేశం దూరం అవుతాయని తెలిపారు అప్పుడే మనం మన ఊరు మన దేశం అభివృద్ధి జరిగి శాంతి స్థాపన దేశంలో జరుగుతుందని తమ ప్రసంగంలో ప్రసంగించారు. ఈ ఈద్ ముబారక్ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ సంఘసంస్కర్త పులిమామిడి రాజు బోడపల్లి రవి తెలంగాణ జేఏసీ కన్వీనర్ శంకరప్ప సి ఎస్ ఐ చర్చి పాస్టర్ గిరి ప్రసాద్ ముగ్ధం హలీ సరిపోద్ది నిజాముద్దీన్ అబ్దుల్ నయీబ్ జమాబు కార్యకర్తలు పట్టణ కౌన్సిలర్లు రాజకీయ ప్రముఖులు అధిక సంఖ్యలో హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోడపల్లి రవి ఉపాధ్యాయులు సమాజానికి తన వంతు సహాయం లక్ష రూపాయలు కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది.

# 45 పాఠశాలలకు మహర్దశ

## -డి.అంజయ్య మండల విద్యాధికారి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : అమ్మ అదర్శ పాఠశాల కమిటీలతో ఈరోజు మంగళవారం నాడు సమావేశం ఏర్పాటు చేసి 45 పాఠశాలలకు 1కోటి 56లక్షల 20వేలతో మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని డి.ఈ రాంకుమార్, ఎంపీడీవో లక్ష్మీ, ఎంఈఓ అంజయ్య, ఏపీఎం నర్సింలు అమ్మ అదర్శ పాఠశాల కమిటీల ద్వారా పనులు వెంటనే ప్రారంభించి, పాఠశాల పునః ప్రారంభం జూన్ 12లోగా అన్ని పనులు పూర్తి చేసుకోవాలి అని తెలుపడం జరిగింది. త్రాగునీటి వసతి, మరుగుదొడ్ల మరమ్మతులు విద్యుదీకరణ, భవనం మైనర్ రిపేరులు చేసుకోవాలని తెలపడం జరిగింది. అన్ని వస్తువులు నాణ్యమైనవి ఉపయోగించాలని, కాంప్లెక్స్ ప్రాధానోపాధ్యాయులు, 45 పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు పరిశీలించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈలు లక్ష్మయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్ లు సిఆర్పిలు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్‌తో అధిక దిగుబడి

## ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపాలి
## -జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి జి.సువర్ణ



నంగునూర్, మేజర్ న్యూస్:రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలి.ఆయిల్ పామ్ తో అధిక దిగుబడి వస్తుందని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి జి.సువర్ణ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అక్కేనపల్లి గ్రామంలో అయిల్ ఫామ్ తోటలలో తీసుకోల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధిక దిగుబడి మరియు నిరంతరాయంగా అదాయాన్నిచ్చే అయిల్ పామ్ పంటను సాగు చేయాలని అన్నారు. వేసవిలో ఆయిల్ పామ్ మొక్కల చుట్టూ జీలుగా / జనుము విత్తనాలను వేసుకోవాలని సూచించారు. వేసవిలో మొక్క చుట్టూ జనుము నాటడం వల్ల గాలిలో తేమశాతం పెరిగి మొక్క పెరుగుదలకు దోహద పడి మైక్రో వాతావరణం వృద్ధి చెందుతుందన్నారు. తదుపరి తొలకరి వర్షాకాలం వరకు జనుము ఎదుగుదలని కొనసాగించి పూత రాకముందే కల చిన్న ముక్కలుగా కత్తిరించి పాదులో వేయడంవల్ల కలుపును నివారించడమే కాకుండా సేంద్రీయ ఎరువుగా మార్పు జరిగి తేమను నిలువరింపు చేస్తోందని అన్నారు.అలాగె మొక్కలకు డ్రిప్ ద్వారా 2నుంచి 3గంటలు నీటిని ఉదయం, సాయంత్రం వేళలో ఇవ్వాలన్నారు.అలాగే పూల గుత్తిలను ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు.ఇది 30 నెలల వరకు కొనసాగించాలని పేర్కొన్ననారు.అదేవిధంగా మన మండలంలో వచ్చే 2,3 నెలలలో ఆయిల్ పామ్ గెలల కోత ప్రారంభం అవుతుందని తెలిపారు.అలాగే గెలలు కొనడం కూడా మొదలవుతుందని తెలిపారు.అదేవిధంగా నర్మెట్ట గ్రామంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు చురుగ్గా జరుగుతున్నాయిని చెప్పారు. రైతులెవరు అధైర్యపడవద్దని,ఫ్యాక్టరి పనులు కూడా 8లేదా 10నేలలో పూర్తవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫీడ్ డిప్యూటీ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి,జిల్లా ఇంచార్జ్ శంకర్,హార్టీకల్చర్ ఆఫీసర్ బాలాజీ,ఆయిల్ ఫీడ్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువమోర్చా సిద్దిపేట జిల్లా ప్రోగ్రాం
# కోఆర్డినేటర్‌గా పెద్ద కురుమ కరుణాకర్



మిరుదొడ్డి , మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన యువనాయకుడు పెద్దకురుమ కర్ణాకర్ కు భారతీయ జనతా యువమోర్చా సిద్దిపేట జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమిస్తూ భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు మంగళ వారం రోజున ఒక ప్రకటనలో తెలుపారు.కర్ణాకర్ గతంలో బాల్యం నుండి స్వయం సేవక్ గా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖ ముఖ్య శిక్షక్ గా మరియు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మిరుదొడ్డి నగర సంయుక్త కార్యదర్శిగా నగర కార్యదర్శిగా దుబ్బాక బాగ్ కన్వీనర్ గా విద్యార్థి సమస్యల పట్ల అలుపెరగని పోరాటం చేశారనీ అన్నారు.విద్యార్థులలో దేశభక్తి జాతీయత నింపారని అన్నారు.భారతీయ జనతా యువమోర్చా మండల ఉపాధ్యక్షులుగా భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వహించడం జరిగిందిఈ సందర్భంగా కర్ణాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా ఎన్నిక చేసిన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు కు బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి కి అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి కన్నంటి శ్రీనివాస్ కి మిరుదొడ్డి మండల అధ్యక్షులు దేవరాజు కు అలాగే సిద్దిపేట జిల్లా అధ్యక్షులు దినేష్ కి మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలుపారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

# సదాశివపేట ఇఎస్ఐ డిస్పెన్సరీలో ఉద్యోగుల కొరత..!



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట సమీపంలో కొత్తగా పరిశ్రమల స్థాపన కారణంగా, ఐపి లు మరియు ఐఎఫ్ఎస్ జోడింపులు విపరీతంగా పెరిగాయని, సదాశివపేట ఇఎస్ఐ డిస్పెన్సరీలో సిబ్బంది తక్కువ సంఖ్యలో ఉన్నందున ప్రస్తుతం ఉన్న ఇఎస్ఐ డిస్పెన్సరీ సిబ్బంది రోగులకు సరిగా సేవలు ఇవ్వలేకపోతున్నారని, ఈ విషయాన్ని పరిశీలించి, సిబ్బంది పెంచాలని డి ఓ ఐ ఎమ్ డి ముషీరాబాద్ గారికి వినేతపత్రం వ్రాసి, ఈరోజు ఎమ్ఆర్ఎఫ్ యూనియన్ అధ్యక్షులు హుగ్గెల్లి రాములు ఆదేశాల మేరకు, యూనియన్ నాయకులు,సదాశివపేట ఇఎస్ఐ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జిమ్యా కి ఇవ్వడం జరిగింది.

# కోలపల్లి చెక్ పోస్ట్ వద్ద 2 లక్షల రూపాయలు పట్టుకున్న పోలీసులు



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : 161వ జాతీయ రహదారి పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కోలపల్లి చెక్ పోస్ట్ వద్ద మంగళవారం పేట ఎస్సై శంకర్ రెండు లక్షల రూపాయల నగదును పట్టుకున్నారు.. మహారాష్ట్ర నాందేడ్ నుండి హైదరాబాద్కు వెళ్తున్న షేక్ సమీర్ వాహనంలో ఎలాంటి ద్రోపత్రాలు లేకుండా రెండు లక్షల రూపాయలు తీసుకెళ్తుండగా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు.. ఈ డబ్బులను సంగారెడ్డి గ్రీవెన్స్ కమిటీలో డిపాజిట్ చేయనున్నట్లు తెలిపారు.. ఆయన వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# 23 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ



హైదరాబాద్ మేజర్ న్యూస్ : నేడు ప్రకటించిన యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ 2023 ఫలితాలలో, హైదరాబాద్ లో అశోక్ నగర్ లోని రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ, విద్యార్థులు 23 కి పైగా ఆల్ ఇండియా సర్వీసులు సాధించి విజయ పరంపర కొనసాగించారు. 2021 ఫలితాల్లో 6 విద్యార్థులు, 2022 ఫలితాల్లో 15 మంది విద్యార్థులు నేటి 2023 ఫలితాల్లో 23 కి పైగా మంది విద్యార్థులు అకాడమీ నుండి సర్వీసులు సాధించడం చాలా సంతోషంగా, స్ఫూర్తిదాయకంగా ఉందని అకాడమీ డైరెక్టర్స్ డాక్టర్ గడియారం వివేకానంద, శ్రీ రామ్ ముప్పాళ్ళ, మరియు సి ఎల్ న్ ధవేజీ తెలిపారు. పత్రికా సమావేశం లో రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ నుండి దోనూరు అనన్య రెడ్డి (ఏఐఆర్-3) , నందల సాయికిరణ్ ( ఏఐఆర్27), బెంజో ప్ జోస్ ( ఏఐఆర్-59), రావుల జయసింహ రెడ్డి (డి దోనూరు అనన్య రెడ్డి (ఏఐఆర్-3) , నందల సాయికిరణ్ ( ఏఐఆర్27), బెంజో ప్ జోస్ ( ఏఐఆర్-104), అశ్విన్ మని దీప్ కాకుమాను ( ఏఐఆర్-148), సుషీర్ శ్రీకృాఎష్ణ ( ఏఐఆర్-155), వినీత్ లోహిదక్షన్ ( ఏఐఆర్-169), పెంకీసు ధీరజ్ రెడ్డి ( ఏఐఆర్-173), బి సహరిత ( ఏఐఆర్-217), బన్న వెంకటేష్ ( ఏఐఆర్-467), కే శ్రీనివాసులు ( ఏఐఆర్-526), కొయ్యడ ప్రణయ్ కుమార్ ( ఏఐఆర్-554), మర్రిపాటి నాగ భరత్ (డి దోనూరు అనన్య రెడ్డి (ఏఐఆర్-3) , నందల సాయికిరణ్ ( ఏఐఆర్27), బెంజో ప్ జోస్ ( ఏఐఆర్-580), పోటువు రెడ్డి భార్గవ్ ( ఏఐఆర్-590), కె అర్పిత ( ఏఐఆర్-639), చౌహన్ రాజ్ కుమార్ ( ఏఐఆర్-703), గాదె శ్వేత ( ఏఐఆర్711), కొలనుపాక సహన ( ఏఐఆర్-739), ఆధ సందీప్ కుమార్ ( ఏఐఆర్-830), కే శశికాంత్ ( ఏఐఆర్-891), అనుప్రియ నినావత్ ( ఏఐఆర్914), రావూరి సాయి అలేఖ్య ( ఏఐఆర్-938) మరియు జటోత్ శృాఎతి ( ఏఐఆర్ ఏఐఆర్985) లతో కలిపి మొత్తంగా 23 మంది ర్యాంకులు సాధించారు 2030 నాటికి 100 మంది ఐఏఎస్ మరియు 100 మంది ఐపీఎస్ లను దేశానికి అందించడమే అకాడమీ లక్ష్యంగా పెట్టుకుందని ఆ దిశగా ఈ ఫలితాలు ఉండటం ఆనందాన్ని ఇస్తుందని, 2014లో విజేతగా నిలిచి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ సాధించిన అకాడమీ చీఫ్ మెంటర్ డాక్టర్ గడియారం వివేకానంద తెలిపారు....

# ధర్మ బద్ధమైన జీవితానికి నిలువెత్తు రూపం శ్రీరాముడు : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : ధర్మ బద్ధమైన జీవితానికి నిలువెత్తు రూపం శ్రీరాముడని, మనిషి ఇలా బతకాలి అంటూ ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపాడు కాబట్టే శ్రీరాముడిని అందరూ పురుషోత్తముడని పిలిచారని, సర్వోన్నతమైన ఆదర్శాలకు నిలువెత్తు రూపం శ్రీరాముడని, శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజలు, పార్టీ శ్రేణులు శంభీపూర్ కార్యాలయంలో ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీరామ నవమి వేడుకలకు రావాలని ఆహ్వాన పత్రికలను అందజేసి ఆహ్వానించారు.



# నాలుగు నెలల శిశువుకు అత్యంత క్లిష్టమైన ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ , వైద్యపరంగా ఒక అద్భుతమైన విజయాన్ని సాధించింది. కేవలం నాలుగు ( 4 ) నెలల వయసున్న శిశువుకు సంక్లిష్టమైన ఊపిరితిత్తుల శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఈ మహాద్భుతాన్ని ఆవిష్కరించింది. అంకుర హాస్పిటల్ యొక్క బంజారాహిల్స్ బ్రాంచ్లో పీడియాట్రిక్ సర్జరీ బృాఎందం ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. గర్భంలో ఉండగానే , పుట్టుకతో వచ్చే పల్మనరీ ఎయిర్వే మాల్ఫార్మేషన్తో సమస్యతో బాధపడుతున్న శిశువులకు ఎదుగుదల సమస్యలు రావడం తో పాటుగా, శిశువు అభివృాఎద్ధిని ప్రభావితం చేసే సంభావ్య సమస్యలు కూడా రావచ్చు. అలాగే భవిష్యత్తులో క్యాన్సర్ అభివృాఎద్ధి ముప్పును నివారించడానికి తక్షణ జోక్యం అవసరం.అని పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ యూరాలజీ యొక్క చీఫ్ సర్జన్ డాక్టర్ వివిఎస్ చంద్రశేఖరం అన్నారు థొరాకోస్కోపిక్ లోబెక్టమీతో సహా అధునాతన సాంకేతికతలను ఉపయోగించి, శస్త్రచికిత్స నిపుణులు అతి తక్కువ కోత పద్ధతుల ద్వారా ఊపిరితిత్తులలో వ్యాధి భాగాన్ని విజయవంతంగా తొలగించారు. ఇలాంటి దురదృాఎష్టకర సమస్యల నుండి పిల్లలను రక్షించడంలో సకాలంలో గుర్తింపు మరియు జోక్యం చాలా ముఖ్యమైనవి అని అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ కి చెందిన పీడియాట్రిక్ సర్జరీ మరియు పీడియాట్రిక్ యూరాలజీ చీఫ్ సర్జన్ డాక్టర్ వివిఎస్ చంద్రశేఖరం అన్నారు. ఊపిరితిత్తులలో పుట్టుకతో వచ్చే క్రమరాహిత్యాలు 1 లక్ష మంది శిశువులలో 30-42 మందిలో కనిపించే అరుదైన అంశం. ఈ సమస్యలను సకాలంలో గుర్తించడం వల్ల పెద్దయ్యాక వినాశకరమైన ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు మరియు క్యాన్సర్ల నుండి పిల్లలను రక్షించవచ్చు . వారు ఆరోగ్యకరమైన వ్యక్తులుగా ఎదగడంలో సహాయపడుతుంది. అని అన్నారు.

# సంక్షేమ, కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన సభలో పాల్గొన్న పట్నం సునీత మహేందర్ రెడ్డి

జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ లో గల టిఎన్ఆర్ గార్డెన్స్ లో అలాగే 131 కుత్బుల్లాపూర్ డివిజన్, 129 సూరారం డివిజన్, 130 సుభాష్ నగర్ డివిజన్ లలో సంక్షేమ, కుల సంఘాల ఆత్మీయ సమ్మేళన సభ నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్గా పది సంవత్సరాలు మీకు సేవలు అందించిన అనుభవం ఉందన్నారు. నేను మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీయొక్క సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నేను లోకల్ కాదు అని ప్రతిపక్ష పార్టీల వారు అంటున్నారు. అసలు వారు నాన్ లోకల్ ఒకరేమో కరీంనగర్ నుంచి మరొకరేమో వరంగల్ నుంచి వచ్చారన్నారు. తనను గెలిపిస్తే అర్హులైన వారికి సంక్షేమ పథకాలను అందిస్తూ, నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి పరుస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్, మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కోఆర్డినేటర్ శోభారాణి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరి వర్ధన్ రెడ్డి, టి పి సి సి కార్యదర్శులు జోష్ణ శివారెడ్డి, భూపతిరెడ్డి, పునారెడ్డి, మేడ్చల్




జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆర్.లక్ష్మి 132 జీడిమెట్ల డివిజన్ మహిళాకాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగలక్ష్మి, 132 జీడిమెట్ల డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బేకు శ్రీను, జిల్లా ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, దళిత సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఆవిర జేమ్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోరిగే బాలప్ప, సంతోష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు యం.డి. రషీద్, గార శ్రీనివాస్, బిజిలి కృాఎష్ణ, నక్క ప్రకాష్, లక్ష్మి, సుజాత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జై శ్రీరామ్ అవార్డ్స్ ప్రదానం




రాగా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ రంజని ఆధ్వర్యం లో జై శ్రీరామ్ అవార్డ్స త్యాగరాయ గానసభలో ప్రధానం చేశారు.ఇది సంస్థ 11వ ఈవెంట్.గోవర్ధన్ అడ్వకేట్ కేంద్రీయ విద్యాలయం బేగంపేట ప్రిన్సిపాల్ శంకర్ కేంద్రీయ విద్యాలయం భువనగిరి ప్రిన్సిపాల కీవీ చంద్రమౌళి ధరణి కమ్యూనికేషన్స్ హేమప్రసాద్ అతిధులుగా పాల్గొన్నారు.కీర్తన యశస్వీ సరితా పవన్ పాల్గొన్నారు.శ్రీరామ నవమి ని పురస్కరించుకుని ఈ కార్య క్రమం జరిగింది./ ముషీరాబాద్ మేజర్ న్యూస్

# 20న సింగపూర్‌లో అంతర్జాతీయ మహిళా సదస్సు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :యునైటెడ్ నేషన్స్, యునిసెఫ్, యునెస్కో సహకారంతో ఇంటిగ్రేటెడ్ గ్రామీణ అభివృాఎద్ధి సంస్థ (ఐఆర్డిఏ) సింగపూర్ లో అంతర్జాతీయ మహిళా సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు పి. వినయ్ కుమార్ తెలిపారు. ఇండియా నుంచి పలువురు మహిళా ప్రముఖులు పాల్గొంటున్నారని వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచి ప్రముఖ కూచిపూడి నృాఎత్య కళాకారిణులు డా. వనజా ఉదయ్, డా. వి. వినీల రావు, ఫిల్మ్ మేకర్ రుబీనా పర్వీన్,, సరిత మన్నెం, సీనియర్ పాత్రికేయులు డా. మహ్మద్ రఫీ, డా. వినయ్ సరికొండ, మణిపూర్ నుంచి డా. రావొమి రాబిన్ హెమి, ఢిల్లీ నుంచి డా. గీతా బోరా, బెంగళూరు నుంచి డా. సయ్యద్ రఫీ, నెల్లూరు నుంచి సామాజికవేత్త కె. రత్నం తదితరులు యునైటెడ్ నేషన్స్ లక్ష్యాలపై పత్ర సమర్పణ చేయనున్నారని, కళ పత్రిక మీడియా పార్టనర్ గా వ్యవహరిస్తున్నదని పి. వినయ్ కుమార్ తెలిపారు.

# ‘సీఎస్‌బీ’లో సివిల్స్ విజేతల సందడి...




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ లో సివిల్స్ లో మంచి ర్యాంకులు సాధించారు. ఈమేరకు అశోక్‌నగర్‌లో అకాడమీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. విజేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మెరుగు కౌషిక్82,ధీరజ్‌రెడ్డి173 ,హరిప్రసాద్‌రాజు 198,కే. శ్రీనివాసులు 475,కిరణ్526,నాగభరత్568, ఐశ్వర్య580,రాజ్‌కుమార్ చౌహాన్ 649,ఆదా సందీప్‌కుమార్703,కే.రాహుల్830, హనిత వేములపాటి873,కే. శశికాంత్891,మీన899, రావూరి సాయి అలేఖ్య938, నవ్యశ్రీ995.విజేతలుగా నిలిచారు. అకాడమీ డైరెక్టర్ బాలలత విద్యార్థుల కృషిని వివరించారు. విజేతలు తమ విజయగాథలను విన్పించారు.సివిల్స్ విజేతల పారెంట్స్‌పారెంట్స్‌కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# 50ర్యాంకుల సాధించిన అనలాగ్ ఇనిస్టిట్యూట్..




అనలాగ్ ఐఏఎస్ ఇనిస్టిట్యూట్(ఇందిరాపార్కు క్రాస్ రోడ్స్, దోమలగూడ) ప్రతిష్టాత్మక సివిల్స్‌పరీక్షల్లో అన్ని బ్రాంచీలు కలిపి 50 టాప్ ర్యాంకులను సాధించింది. 12, 26, 47, 50..తదితర ర్యాంకులను 100లోపు 6 ర్యాంకులను సాధించింది .ఇనిస్టిట్యూట్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో శ్రీకాంత్‌విన్నకోట మాట్లాడుతూ తమ సంస్థసివిల్స్‌లో అద్భుత విజయాలను సాధిస్తుందన్నారు.హనిత వేములూరి 887 (విశాఖ)ర్యాంకు సాధించింది. హనిత తన విజయనేపథ్యాలను వివరించింది. -ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ...

# కోటి రూపాయల ఆస్తిని చవగ్గా కాజేసిన అధికార పార్టీ నేత

- నా సంతకం లేకుండా అక్రమంగా మా ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్న కాంగ్రెస్ నేత ఫరీద్‌పై చర్యలు తీసుకోవాలి
- నా తండ్రికి మాయమాటలు చెప్పి, మద్యం తాగించి గుట్టు చప్పుడు కాకుండా ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు
- ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తుండగా అంబర్‌పేట పోలీసులతో కలిసి బెదిరింపులకు పాల్పడుతున్నారు
- వేధింపులు,బెదిరింపులు ఇలాగే కొనసాగితే కుటుంబమంతా మూకుమ్మడిగా ఆత్మహత్యలు చేసుకుంటాం
- గోల్నాక దుర్గా నగర్‌కు చెందిన ఆనంద్, ఉషశ్రీ దంపతులు హెచ్చరిక



అంబర్ పేట్,మేజర్ న్యూస్ : తన కన్న తండ్రి పరిష సాయికుమార్ కు మాయ మాటలు చెప్పి ఆయనకు మద్యం తాగించి తనకు ఎలాంటి సమాచారం లేకుండా తన సంతకం లేకుండా తాత పేరునా ఉన్న అంబర్ పేట అలీ కేఫ్ దుర్గా నగర్ లోని 100 గజాల స్థలాన్ని గోల్నాక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్ అక్రమంగా కొనుగోలు చేశాడని తన కుటుంబాన్ని తీవ్రంగా వేధిస్తున్నాడని పరిష ఆనంద్ ఆరోపించారు. అంబర్ పేట పోలీసులతో కలిసి ఫరీద్ ఇంటిని ఖాళీ చేయమని తనను బెదిరిస్తున్నాడని, బెదిరింపులు వేధింపులు ఇలాగే కొనసాగితే తాను తన భార్య పిల్లలు మూకుమ్మడిగా ఆత్మహత్యకు పాల్పడతామని ఆయన తెలిపారు. తమ ఆత్మహత్యకు ఫరీద్, అంబర్ పేట పోలీసులే కారణమని ఆయన ఆరోపించారు. పరిషా ఆనంద్, ఆయన భార్య పరిష ఉష్రశీలు మీడియాతో మాట్లాడుతూ తమ గోడును వెళ్ళబోసుకున్నారు. తన తల్లి పరుష స్వరూప రాణి తండ్రి అయిన అంజయ్య కొన్ని ఏళ్లు క్రితం దుర్గా నగర్ లో 2 వందల చదరవు గజాల స్థలాన్ని కొనుగోలు చేశారని ఆనంద్ తెలిపారు. అయితే తన తల్లి స్వరూప రాణి పేరున ఉన్న ఈ స్థలాన్ని తండ్రి సాయికుమార్ తన పేరున మార్చుకుని ముందుగా వంద గజాల స్థలాన్ని ఇతరులకు అమ్ముకున్నాడని ఆయన తెలిపారు. అప్పటినుంచి తన భార్య ఇద్దరు పిల్లలు, తల్లి తండ్రులతో కలిసి మిగిలిన 100 చదరవు గజాల ఇంటిలో( నెంబర్ 2-3-692/1/డి/28) ఉంటున్నామని ఆయన తెలిపారు. కొద్ది రోజుల క్రితం గోల్నాక డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ ఫరీద్ తన తండ్రి సాయికుమార్ కు రోజు మద్యం తాగిస్తూ, ఆయనకు మాయ మాటలు చెబుతూ ఒక్కగానొక్క కుమారుడినైనా తనకు ఎలాంటి సమాచారం లేకుండా తానుంటున్న 100 చదరవు గజాల స్థలాన్ని గుట్టు చప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని ఆనంద్, ఉష్రశీ దంపతులు తెలిపారు. తనకు సమాచారం ఇవ్వకుండా, తన సంతకము లేకుండా ఫరీద్ తమ ఇంటిని ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకుంటాడని వారు ఆరోపించారు. దీంతో తాను న్యాయం సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించి పార్టిషన్ సూట్ ను ( కేసు నంబర్ 5818) ఫైల్ చేశానని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు సిటీ సివిల్ కోర్టులో నడుస్తున్న క్రమంలో ఫరీద్, అంబర్ పేట ఎస్సై విజయ్ కుమార్ తో కలిసి బెదిరింపులకు పాల్పడుతూ తనతో పాటు భార్య ఇద్దరు పిల్లలను తాను వుట్టిన తన తాత ఇంటి నుంచి బలవంతంగా వెళ్ళగొట్టాలని ప్రయత్నిస్తున్నారని ఆనంద్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయమై తాను గౌరవ కోర్టుకు, తూర్పు మండలం డిసిపికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మమ్మద్ అబ్దుల్ ఫరీద్, అంబర్ పేట ఎస్సై విజయ్ కుమార్ వేధింపులు, బెదిరింపులు ఇలాగే కొనసాగితే తాను తన భార్య ఇద్దరు పిల్లలతో కలిసి ఇంటి ముందే మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటామని ఆనంద్ హెచ్చరించారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రయోగాధార పరిశోధనపై గీతమ్‌లో వేసవి పాఠశాల



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ (జీఎస్బీ) హైదరాబాద్ లో ఆర్థిక, ఎకనామిక్స్ శాస్త్రాలలో ప్రయోగాధార పరిశోధన ద్వారా నైపుణ్యాలను మెరుగు పరచు కునేందుకు, ఆయా రంగాల నిపుణులతో పరిచయాలను పెంపొందించు కునేందుకు మే 20 నుంచి 24న తేదీ వరకు నేనని పాఠశాలను నిర్వహించనున్నట్లు కన్వీనర్ డాక్టర్ అజయ్ కుమార్. వెల్లడించారు, పీహెచ్ డీ విద్యార్థులు, అధ్యాపకులు, మేనేజ్మెంట్ విద్యార్థులకు పరివర్తన అనుభవాన్ని అందించే లక్ష్యంతో జి ఎస్ బి లోని ఆర్థిక విభాగం దీనిని నిర్వహిస్తున్నట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక,అకౌంటింగ్ పరిశోధనలో నైపుణ్యాలు,జ్ఞానాన్ని పెంపొందించడం కోసం నిర్వహిస్తున్న ఈ వారం. రోజుల కార్యక్రమంలో భాగంగా, జీఎస్‌ఏలో కొత్తగా స్థాపించిన బ్లూమ్బర్గ్ ఫైనాన్స్ ల్యాబ్ ను వినియోగించుకునేలా సెషన్లు రూపొందించినట్టు తెలిపారు. ఈ వారం రోజుల కార్యక్రమంలో పాల్గొనేవారు, కార్పొరేట్ ఫైనాన్స్, కార్పొరేట్ గవర్నెన్స్, బిహేవియరల్ ఫైనాన్స్ /ఎకనామిక్స్ పాటు ఎకనామిక పాలసీ చర్చల గురించి తెలుసుకుంటారన్నారు.పరిశోధనా ఇతివృాఎత్తాలను రూపొందించడం, అనుభానిక పరిశోధనలో విధానపరమైన సవాళ్లను పరిష్కరించడం, ఆచరణాత్మక అంతర్వాఎష్టులతో నైపుణ్య కథనాల ను ప్రభావవంతంగా రాయడం, ప్రచురించడం చేస్తారని డాక్టర్ అజయ్ వివరించారు. అంతేగాక, ఎంపిక చేసుకున్న ఒక ప్రాజెక్టులో పనిచేస్తారని, ఈ కార్యక్రమం ముగిసిన 30 రోజులలోపు ముసాయిదా ప్రాజెక్టు నివేదికను సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఐఐఎం నాగపూర్ చెందిన డాక్టర్ సతీష్ కుమార్, ఐఐఎం సిబ్లింగ్ కు చెందిన డాక్టర్ వర్షిత వంటి ప్రఖ్యాత నిపుణులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తలుగా పాల్గొంటారని తెలిపారు. పీహెచ్ డీ విద్యార్థులు, అధ్యాపకులు, మేనేజ్మెంట్ విద్యార్థులు, ఆర్థిక, దాని అనుబంధ రంగాలలో పరిశోధన చేసే వారు కూడా ఈ వేసవి పాఠశాలలో పాల్గొనడానికి అర్హులని డాక్టర్ అజయ్ స్పష్టీకరించారు.పేర్ల నమోదు, రుసుము, వసతి తదితర వివరాల కోసం తన మొబైల్ నెం. 88266 99667ను సంప్రదించాలని,లేదా 14. కు ఈ-మెయిల్ చేయాలని కన్వీనర్ సూచించారు.

## జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణిని సత్కరించిన టిఎన్‌జిఓ జిల్లా స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఉగాది,రంజాన్ పండుగలతోపాటు పదవ తరగతి స్పాట్ వాల్యూవేషన్ క్యాంపులను ఎంతో విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణిని టి.ఎన్.జి.ఓ.హైదరాబాద్ జిల్లా స్కూల్ ఏడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్,కార్యదర్శి ఎం. భాస్కర్,జాయింట్ సెక్రెటరి జయంతి రెడ్డిలు ప్రత్యేకంగాకల్సి ఆమెకు పూలబోకే అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చారి,రాజశేఖర్, రాజ్ కువార్,అర్చనా,అనురాధ,సరళారెడ్డి,విజయలక్ష్మి,సుగుణా రెడ్డి,అజ్మత్,విల్లియం,ఖాజా,సోహెల్,అహ్మద్,ఫయాజ్,అల్తాఫ్,గిరిజా తదితరులు పాల్గొని,డి.ఈ.ఓ.కు అభినందనలు తెలియజేశారు.

## చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో పర్యటించిన బిజెపి హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి కె. మాధవి లత



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ః బి.జె.పి. హైదరాబాద్ నియోజకవర్గం లోక్‌సభ అభ్యర్థి కె. మాధవి లత మంగళవారం చంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలోని బండ్లగూడ,సి.ఆర్.పి.ఎఫ్.క్వార్టర్స్,చంద్రాయణ్‌గుట్ట,కుమ్మర్‌వాడి,ఇందిరానగర్ తదితర బస్తీల్లో స్థానిక బి.జె.పి. నేతలతోకల్సి పాదయాత్రచేసి, ఓటర్లనుకల్సి మజ్లీస్ పార్టీని ఓడించాలంటే, వచ్చే ఎన్నికల్లో బి.జె.పి. పార్టీకే ఓటువేసి,తనను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయం : మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం భారతీయ జనతా ఇన్చార్జి మాధవరం కాంతారావు అన్నారు. కెపిహెచ్బి కాలనీ టెంపుల్ బస్ స్టాప్ లో మధుకర్ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని మాధవరం కాంతారావు, సుభాష్ చంద్ర బోస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు కర్ర గోపి, నర్వ పవన్, సత్తిరాజు గుప్తా, మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి తోట రమేష్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలి.. వి.జగదీశ్వర్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషంగా ఉండాలని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాస్థానంలో జరిగిన శ్రీమదలర్మేల్ మంగా పద్మావతీ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల 33వ వార్షిక బ్రహ్మోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భాను ప్రసాద్, భాషిపాక యాదగిరి నియోజకవర్గ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## అనాధ చిన్నారులతో కలిసి జన్మదినోత్సవ వేడుకలు జరుపుకున్న మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్,టి.పి.సి.సి. ఏస్సీ సెల్ మాజీ చైర్మన్,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మిత్ర కృష్ణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని హెల్పింగ్ హ్యాండ్స్ చిన్నారులతోకల్సి మాజీ కార్పొరేటర్ మిత్ర కృష్ణ ఏలాంటి ఆడంబరం లేకుండా తన జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం మిత్ర కృష్ణ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి, తన జన్మదినోత్సవ వేడుకలను అనాధ చిన్నారులతోకల్సి జరుపుకున్నందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. అనంతరం అనాధ చిన్నారులతోకల్సి మిత్ర కృష్ణ సహా పంక్తి భోజనం చేశారు.

# ఖబర్దార్ బీఆర్ఎస్ నాయకుల్లారా

- కోవర్టు రాజకీయాలు చేస్తూ పార్టీని చీల్చడానికి వచ్చిన...
- కత్తి కార్తికకు మీరు వత్తాసు పలుకుతూ...
- కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే ఊరుకునేది లేదు...
- జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్...



దుబ్బాక మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి పై బి ఆర్ ఎస్ మహిళ నాయకులు అనుచిత వ్యాఖ్యలను చేయడం సిగ్గుచేటని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్ అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ అన్నారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సోమవారం రోజున బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్ పర్సన్ మహిళా జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి పై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఆమెది ఎక్కడో కాదు తొగుట మండలం ఘణపురం గ్రామం ఆమె పై మీరు అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని ఎద్దేవ చేశారు. ఎక్కడ పుట్టింది ఎక్కడ పెరిగింది మా మండలం కాదు మా నియోజవర్గం కాదు అని అంటున్నారు. అది వారి అవివేకానికే వదిలేస్తున్నాం అని తెలిపారు అసలు కత్తి కార్తిక ది ఏ ఊరు ఎక్కడ పుట్టింది.ఆమెది ఏమి ఏ నియోజకవర్గం మీకు తెలుసా అవగహన లేకుండా మాట్లాడటం సరిందికాదని హితువు పలికారు. ఆమెది సికింద్రాబాద్ మాజీ మంత్రి తీగుల్ల పద్మారావు అన్న మనవరాలు కత్తి కార్తీక అమెకు ఇక్కడ ఓటు హక్కు లేదు ఆమె బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు అని మాట్లాడుతున్నారు. ఆమె అసలు అధ్యక్షురాలు కాదు. ఆమె రాజకీయ కోవర్టు. ఆమె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు. బహుజన బిడ్డ అని మీరు అని చెప్పుకుంటున్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లమందరం బహుజనలం కాదా. ఈ ఆంధ్రోళ్ల మోచేతి నీళ్లు తాగె కత్తి కార్తిక ఎవరు?ఆరు గ్యారెంటీ ల గురించి కూడా మాట్లాడుతున్నారు ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు పూర్తి చేసుకున్నము. ఇంకో గ్యారెంటీ నిన్న ముఖ్యమంత్రి ఆగస్టు 15 లోపల ఈ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. మిమ్మల్ని ప్రజలు నమ్మక మీ టీఆర్ఎస్ పార్టీని ఒడగొట్టారు. మీరు దీన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. మీకు ఇప్పుడు ఎంపీ ఎలక్షన్లో ఓటమి భయంతో ఎప్పుడు చూడు కాంగ్రెస్ పార్టీపై బురద జల్లలని చూస్తున్నారు. దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. కొంతమంది టిఆర్ఎస్ మహిళలు అసలు కాంగ్రెస్ పార్టీలో మహిళలు లేరు అంటున్నారు కాంగ్రెస్ పార్టీలో చాలామంది మహిళలు ఉన్నారు మీరు ఒకసారి వచ్చి తెలుసుకోండి. టిఆర్ఎస్ పార్టీ మహిళలకు కాంగ్రెస్ పార్టీ పైన మాట్లాడే సభ్యత సంస్కారం ఉందా అది తెలుసుకోండన్నారు. ఈ దుబ్బాక ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోయింది ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అధికార పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. మంచిది కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ చేసే మోసాలను ప్రజలకు తెలియజేస్తాంఅని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంగరి రవి ఉపాధ్యక్షుడు కడుదురి నరేందర్ రెడ్డి,దుబ్బాక మున్సిపల్ యూత్ అధ్యక్షులు కరటే మాస్టర్ బురాని శ్రీకాంత్, సినియార్ నాయకులు మల్లుగారి రామచంద్ర రెడ్డి, అన్వర్, ఐరేని సాయితేజ గౌడ్, బిల్ల బాలరాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**వీడియో కాన్ఫరెన్స్‌లో నల్గొండ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరి చందన దాస్**



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : రాబోయే నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ కు సంబంధించి పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చెయ్యాలని రిటర్నింగ్ అధికారి , నల్గొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాస్ ఆయా జిల్లాల ఎన్నికల అధికారులకు సూచించారు. మంగళవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ కు అన్ని ఏర్పాట్లు చేయ్యాలని సూచించారు. సరిపడినన్ని బ్యాలట్ బాక్సులు అందుబాటులో ఉండేలా మరియు పోలింగ్ కేంద్రాల్లో ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాలు ప్రకారం అన్ని ఏర్పాట్లు చెయ్యాలన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత స్ట్రాంగ్ రూం కి పోలైన బ్యాలెట్ బాక్సులు అత్యంత పకడ్బందీగా రూట్ మ్యాప్ సిద్ధం చేసుకుని ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చేరవేసేలా చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించారు.

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. మనుచౌదరి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ పి.శ్రీనివాస్ రెడ్డి, ఎలక్షన్ డిటి జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి సమాజానికి బాల సాహిత్యం అవసరం



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్...మారుతున్న సమాజములో తెలుగు భాష పరిరక్షణ కోసం తెలుగు ఉపాధ్యాయులు చేస్తున్న కృషి గొప్పదని,సాహిత్యాభిరుచి గల వారిలో క్రమశిక్షణ, నైతిక విలువలు ఎక్కువ గా ఉంటాయని ,తెలుగు భాష కున్న మాధుర్యం గొప్పదని,విద్యార్థులలో సృజనాత్మకత కు మెరుగులు దిద్దుతున్న సుగుణ సాహితి సేవ ప్రశంసనీయమని సిద్దిపేట మండల విద్యాధికారి సత్తు యాదవరెడ్డి అన్నారు. మంగళ వారం సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన సుగుణ సాహితి సమితి ఉగాది బాలల కథల పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుగుణ సాహితి సమితి కన్వీనర్ భైతి దుర్గయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులకు నగదు బహుమతులు అందచేశారు.విద్యార్థులను కథలు వ్రాసేలా ప్రోత్సాహించిన 23 మంది ఉపాధ్యాయులను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి సయ్యద్ షౌకత్ అలీ.ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు మర్పడగ చెన్నకృష్ణా రెడ్డి,బాల సాహితి వేత్త సంఘనభట్ల చిన రామ కిష్టయ్య ,కవి కొమురవెల్లి అంజయ్య ,రచయిత పర్కపెల్లి యాదగిరి, కవి వేల్పుల రాజు, సాహితీవేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తలిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను పరిశీలించిన ఆడిట్ బృందం



మద్దూర్/మేజర్ న్యూస్ : మండలంలోని నర్సాయపల్లి గ్రామంలో 2018-2022 సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన వివిధ పనులను మంగళవారం అకౌంట్ జనరల్ ఆడిట్ బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా మామిడి తోటలు ల్యాండ్ డెవలప్మెంట్ పనులు సిసి రోడ్డు పనులు నర్సరీ అవెన్యూ ప్లాంటేషన్ పనులను వాటికి సంబంధించిన వర్క్ ఫైల్ లను వాటితో పాటు ఎంపిక చేసిన 16 రకాల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, సీనియర్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్, అడిషనల్ ఆడిట్ ఆఫీసర్ శేషగిరి, కొండయ్య, ప్రభాకర్, పి.ఆర్.ఏ ఈ వినయ్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి భాస్కర్, టి ఏ వెంకటమ్మ, మాధవి, దేవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదరను కలిసిన మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి



జిన్నారం మేజర్ న్యూస్:లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈనెల 18'న పటాన్ చెరు పట్టణంలో మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు కి మద్దతుగా నిర్వహించే ఎన్నికల ప్రచార సభ నిర్వహించిన సందర్భంగా సోమవారం రాంచంద్రపురంలోని శ్రీ కన్వెన్షన్'లో వైద్య. ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి నీలం మధు తో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఎన్నికల సమయంలో ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేసే నీలం మధు ని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని మంత్రికి విన్నవించారు.కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలు విజయం సాధించేలా కష్టపడి పని చేస్తామన్నారు. కార్యక్రమంలో జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.లక్ష్మ రెడ్డి , వడ్డే కృష్ణ , బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి , ఐ.ఎన్.టి.యు.సీ జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి , శంకర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగీతం సుల్తాన్ పటేల్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి సమక్షంలో టీఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో మంగళవారం నాడు రాయికోడ్ మండలం సింగీతం గ్రామం సుల్తాన్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని తెలిపారు వారికి పార్టీ కండువా కప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ శెట్కర్ పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తన వంతు కృషి చేస్తానని తెలిపారు